

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## ఇఫ్తార్ విందులో కాకర్ల సురేష్



**వరికుంటపాడు, మార్చి 31, ప్రభాతవార్త :** మండలంలోని తోటల చెరువుపల్లి గ్రామంలో ముస్లీం మత పెద్దలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఉదయగిరి నియో జక వర్గ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ముస్లీం పెద్దలతో పాటు గ్రామస్థులు కాకర్ల సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. ముందుగా హజరత్ మౌళాలి దర్గాలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. మసీదులోకి వెళ్ళి ఇఫ్తార్ విందులో పాల్గొన్నా రు. ముస్లీం సోదరులకు మందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండలపార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధ న్‌రావు, టీడీపీ నేతలు చంద్రా ఉమామహేశ్వ రరావు, చంద్రా వెంకయ్య. పేరం సుధాకర్ రెడ్డి, ముజ్జే లక్ష్మి నారాయణ, పత్తి రవికుమార్, కొమ్మలపాటిజనార్ధన్, నూలవెం కటేశ్వర్లు, దొడ్లమౌళాలి, పిడుగు బాలచంద్ర, సుంకె మహేంద్ర, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు



**విడవలూరు, మార్చి 31, ప్రభా తవార్త:** మండలం ముదివర్తి గ్రామంలో ముస్లిం సోదరులు ఎస్ కే రఫీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు టిడిపి ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ముస్లిం పెద్దలు మాట్లాడుతూ మత పరంగా కొంతసేపు వివరించారు. అనంతరం వేమిరెడ్డి దంప తులకు పలహారం అంద జేశారు. ఎస్. కె రఫీ, హిమాని భాష, రామిరెడ్డి విజయభాన్ రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి వంశి రెడ్డి, చెముకు చైతన్య, శ్రీనివాసులు నాయకులు కార్యకర్తలు పేద్దలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో దగదర్తి ఎయిర్‌పోర్టు నిర్మిస్తాం

### నెల్లూరు వైసిపి పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి



**కావలి, మార్చి 31 ప్రభాతవార్త** అంతర్జాతీయ ప్రమాణాలతో దగదర్తి ఎయిర్‌పోర్టును నిర్మిస్తామని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి తెలిపారు. కావలి నియోజకవర్గం దగదర్తి మండలం వెలుపోడు వద్ద ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో ఎంపి అభ్యర్థి విజయ సాయిరెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావులు పాల్గొన్నారు. ఈ సభలో విజయసాయిరెడ్డి మాట్లాడారు. దగదర్తి ఎయిర్‌పోర్టులో సరుకు రవాణా కోసం ప్రత్యేక కార్గో సర్వీస్, ఎయిర్‌క్రాఫ్ట్ రిపేరు సదుపాయాలతో హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు ధీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. 2018లో దగదర్తి ఎయిర్‌పోర్టును చంద్రబాబును శంఖుస్థాపన చేశాదని వైసిపి అధికారంలోకి వచ్చాక దాని నిర్మాణం చేపట్టనీయకుండా చంద్రబాబుకు సంబంధించిన ఎయిర్‌పోర్టు కాంట్రాక్టర్లు అడ్డుపడ్డారన్నారు. ప్రస్తుతం ఎయిర్‌పోర్టుకు సంబంధించిన భూసేకరణ, ఇతర సమస్యలు పరిష్కరించుకున్నామన్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎయిర్‌పోర్టు నిర్మాణం తప్పక చేపడతామని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నామన్నారు. కావలికి ఉత్తరం వైపు రామాయపట్నం పోర్టు ఇప్పటికే నిర్మాణం పూర్తి కాగా మరో వైపు విమానాశ్రయం నిర్మాణం కానుండటంతో అనుబంధ పరిశ్రమలు పెద్దఎత్తున ఏర్పడతాయన్నారు. కావలిలో ఇండస్ట్రియల్ స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే కావలికి రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, ముంగమూరు కెనాల్, దగదర్తి-రాచర్లపాడు కెనాల్ పూర్తి చేసి కావలి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. భవిష్యత్‌లో కావలి రూపురేఖలు మారుస్తామన్నారు. నెల్లూరు నగరానికి ధీటుగా కావలి అభివృద్ధి చెందుతుందన్నారు. దగదర్తి, బుచ్చిరెడ్డిపాళెం రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి ప్రత్యేక మ్యానిఫెస్టో రూపొందించామన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్ని తప్పక అమలు చేస్తామన్నారు. ఈ వైసిపి ఐదేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో 87 శాతం గృహాలకు ఏదో ఒక రూపంలో లబ్ధిచేకూరిందన్నారు. రానున్న ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఎంపిగా తనను, ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తాను నెల్లూరులో పుట్టి పెరిగానన్నారు. ఇక్కడే విద్యాభ్యాసం చేశానన్నారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాలు గురించి తనకు తెలుసునన్నారు. ఎల్లవేళలా ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో వుంటానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నానన్నారు. కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందించి పేదల బ్రతుకులలో వెలుగులు నింపారన్నారు. పేదలకు మెరుగైన విద్య, వైద్యం అందించారన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటికి తెచ్చారన్నారు. గతంలో చంద్రబాబు పరిపాలన, నేటి జగనన్న పాలన ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందు వరుసలో వుంచుతానన్నారు. తనను, విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, దగదర్తి మండల కన్వీనర్ సుకుమార్‌రెడ్డి, సిద్దారెడ్డి, తాళ్లూరు ప్రసాద్‌నాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ అనిల్‌కుమార్‌రెడ్డి, తిరుపతయ్య, పాల్గొన్నారు.

# త్వరలో నెల్లూరు రూరల్ టిడిపికి చమరగీతం

### వాలంటీర్ల వ్యవస్థపై తెలుగుదేశం కక్షపూరిత ధోరణి-ఆదాల



**నెల్లూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:** 1వ తేది టంఛన్ గా ఉదయం 6 గంటలకే పింఛన్ అందించే వాలంటీర్లపై టిడిపి కక్షపూరిత ధోరణి అవలంబిస్తుందని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రజల నుండి భారీగా మద్దతు అభిస్తుంది. ఈ మేరకు ఆయన ఆదివారం ఉదయం 18వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లోని సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ టి అశోక్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కర్యాక్రమాన్ని ప్రారంభించారు. గడప గడప ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రజలు, వైయస్సార్సీపీ శ్రేణులు భారీ స్వాగతం అందించారు. ఎన్నికల ప్రచారంలో ఆయన ప్రతి ఇంటి గడప తొక్కి వైయస్సార్సీపి ప్రభుత్వం లో జరిగిన మేలును, అడిగి తెలుసుకోవడమే కాకుండా, ఒక్కొక్క కుటుంబానికి ఏ సంక్షేమ పథకాలు అందాయి అనే వివరాలను క్షుణ్ణంగా వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి చేరుకున్న వైసీపీ ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానిక ప్రజల నుండి మంచి ఆదరణ, ఆప్యాయత లభించింది. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజలతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గ నుండి తనను నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డి ని మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైయస్సార్సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం లబ్ది ప్రతి ఇంటికి చేరిందన్న విషయం స్థానిక ప్రజల మాటల్లో వ్యక్తం కావడం మంచి కీలక పరిణామం అని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్సార్సీపి ప్రధాన కార్యదర్శి వేటూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మహిళ మెయిల్ల గౌరి, స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



**కావలి, మార్చి 31 ప్రభాతవార్త** అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రం గాడిలో పడాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని చేసుకుంటేనే సాధ్యమవుతుందని టిడిపి, జనసేన, బిజెపి కావలి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పట్టణంలోని 18, 23 వార్డులలో కావ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన ప్రజలతో మమేకమై జనాన్ని ఆకట్టుకుంటూ ప్రచారం చేపట్టారు. 18వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ శానం హరి, 23వ వార్డు ఇన్‌చార్జ్ వర్దినేని వెంకటేశ్వర్లనాయుడుల ఆధ్వర్యంలో వార్డుల ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా పేలుస్తూ ఆయనకు స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార హామీలు ఇస్తూ కృష్ణారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కావ్య కృష్ణారెడ్డి మాట్లాడారు. కావలిలో పదేళ్లుగా ఎమ్మెల్యేగా వున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. గ్రావెల్ దందా, ఇసుక మాఫియా, ప్రభుత్వ భూములు కబ్జా చేయడం తప్ప నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. చంద్రబాబు సియం అయితే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. కావలి పట్టణంలో తాను చేయబోయే పనులకు సంబంధించిన మ్యానిఫెస్టోను వివరించారు. కావలి ఎమ్మెల్యేగా నన్ను, నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నమ్మకానికి మారు పేరు ఆర్యవైశ్యులు



**నెల్లూరు మార్చి 31, ప్రభాతవార్త-వైద్యం** నీతి, నిజాయితీ, నమ్మకానికి మారు పేరు ఆర్యవైశ్యులని తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీమంత్రి పొంగూరు నారాయణలు తెలిపారు. ఆదివారం నగరంలోని 44వ డివిజనులోని ఆచారి వీధిలో ఉన్న క్లాత్ మర్చంట్ హాల్‌లో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధులుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నారాయణలు పాల్గొన్నారు. మొదట వారు జ్యోతి ప్రజ్వలన చేసి ఆత్మీయ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి ఘనంగా స్వాగతం పలికి, వారివురికి శాలువాలు కప్పి, వెంకటేశ్వరస్వామి చిత్రపటాలను అందచేసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్య వైశ్యులు ప్రశాంత వాతావరణాన్ని కోరుకుంటారన్నారు. వ్యాపారాలు చేసుకుని జీవించే ఆర్యవైశ్యులకు భద్రత, భరోసాతోపాటు ఆర్థికంగా చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎక్కడైనా ప్రశాంత వాతావరణం అంటే అక్కడ వ్యాపారాలు, పరిశ్రమలు అభివృద్ధి అవుతాయన్నారు. దీంతో ప్రభుత్వానికి పన్నులరూపంలో ఆదాయం వస్తుందన్నారు. ఆర్యవైశ్యులకు టీడీపీ హయాంలో ఎన్నో విధాలా ప్రాధాన్యత కల్పించామన్నారు. సమాజంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గౌరవం ఉందన్నారు. తాము నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన వస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. నారాయణ ఒక సిస్టమ్‌ని ఫాలో అవుతూ రాజకీయాలు చేస్తుంటారని దాంతో ప్రత్యర్థులకు భయం పుడుతుందని వేమిరెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో నగర ఎమ్మెల్యే అభ్యర్థిగా నారాయణ, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నామని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి మమ్మల్ని గెలిపించాలని కోరాడు. ఈ కార్యక్రమంల ఆర్యవైశ్య అసోసియేషన్, ఫ్యాన్సీ జనరల్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# అందరికి అందుబాటులో ఉంటూ సేవ చేస్తా ...మేకపాటి



**వరికుంటపాడు, మార్చి 31, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ ప్రజలందరికి నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తాననీ, రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలంటూ ఉదయగిరి వైకాపా అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కనియంపాడు, రామదేవులపాడు గ్రామాల్లో మేకపాటి విజయ సంకల్పయాత్రను నిర్వహించారు. కనియంపాడు గ్రామంలో వైకాపా నేత రేగలగడ్డ బంగారుబాబు, సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్, ఆధ్వర్యంలో మేకపాటి కి మేళ తాళాలతో, పూల వర్షం కురిపిస్తు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఎస్సీ కాలనీ, బిసి కాలనీల్లో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరంబీసీ కాలనీ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి ఓట్లను అడగడం కోసం వస్తారనీ వారి మాటలు నమ్మితే నట్టేటా ముంచుతారన్నారు. కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించారనీ, ఆ పథకాలు అలానే కొనసాగాలంటే తిరిగి జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రులు పాలన చేశారనీ కానీ జగనన్న లాగా సంక్షేమ పాలన చేసిన ముఖ్యమంత్రి లేరన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికోసం ఎంతగానో కృషి చేశారన్నారు. అనంతరం రామదేవుల పాడు గ్రామంలో వైకాపా నేత మేకల పోలయ్య యాదవ్ ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్రకు వచ్చిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువలతో మేకపాటిని ఘనంగా సన్మానించారు. గ్రామంలో ప్రతి ఇంటికి జగనన్న అందించిన పథకాలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమములో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్, మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటవ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, మండల బిసి సెల్ అధ్యక్షుడు పోలుబోయిన మల్లికార్జున యాదవ్, మండల వైస్ ఎంపిపి చెంచల మధు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జిలానీ భాష, స్థానిక నేతలు గుర్రం భాస్కర్ రెడ్డి, రేగలగడ్డ కోటయ్య, మానం నాగభూష ణం, కంచుగంట్ల శీనయ్య, కొండెపోగు కిషోర్, చేవూరి విజయ్, కందికట్టి అజయ్, మేకల భాస్కర్, బోడెపూడి తిరుపతినాయుడు, మండల నేతలు రాయవరపు మధుసూధన్‌రావు, బాదం నారాయణరెడ్డి, దారపునేని చెన్నరాయుడు, మేడసాని చెన్నకేశవులు, బత్తిన కొండమ్మ, నాగరాజు, పెంద్యాల తిరుపతయ్య సర్పంచ్ లుపతాప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం



**నెల్లూరు మార్చి 31, ప్రభాతవార్త-వైద్యం** పార్టీలో ఏవరికైనా సముచిత స్థానాన్ని కల్పిస్తానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. ఆదివారం నగరంలోని 13వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాల్లో నారాయణ పర్యటించి, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాడు. ఈ సందర్భంగా నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఆ డివిజనుకి చెందిన మల్లి వారి స్నేహితులు భారీగా వైసీపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారందరికి నారాయణ పసుపు కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించాడు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ మొదట బాలాజీనగర్ గౌడ్ హాస్టల్ నుంచి ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు నాయుడు పరిపాలన నచ్చి ఎంతోమంది వైసీపీని వీడుతున్నారని, అలాగే స్వచ్ఛంధంగా టీడీపీలో చేరుతున్నారన్నారు. ఒక్క చాన్స్ అని ప్రజల్ని జగన్ నట్టేట ముంచేశాడన్నాడు. రాష్ట్రవ్యాప్తంగా జగన్ పరిపాలనతో అభివృద్ధి అనేదే లేకుండా పోయిందని, ఏపీని సర్వనాశనం చేశాడని విమర్శించాడు. రాష్ట్రం అభివృద్ధి చెం దాలంటే అక్కడ ప్రశాంత వాతావరణం ఉండాల న్నాడు. అప్పుడే వ్యాపారాలు వృద్ధి చెంది, ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుందన్నాడు. దాంతో పరిశ్రమలు స్థానించవచ్చని, యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయన్నాడు. అనంతపురంలో ఒక కియా కంపెనీ స్థాపనతో 10వేల కుటుంబాలు బాగుపడ్డాయన్నాడు. నగరం దుమ్ము లేకుండా ఉండాలన్న ఉద్ధేశ్యంలో రూ.710కోట్లుతో ఎండ్ టూ ఎండ్ రోడ్లు వేయించానని నారాయణ తెలిపాడు. నగరాన్ని దోమల రహిత నగరంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చాడు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన అభ్యర్థించాడు. జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్, నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం-నూర్ భాషా



**నెల్లూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఆధ్వర్యంలో వైసీపీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నూర్ భాషా సంఘం షేక్ సలీమ్ తెలిపారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయ సాయి రెడ్డి. నెల్లూరు జిల్లాఅధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిసి వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డి మస్తానమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మీరా సామెబ్, యూత్ నాయకులు షరీఫ్, నెల్లూరు జిల్లాలో దాదాపు లక్ష ఇరవై మంది నూరుభాషాలు ఉన్నా రని, నూరుబాషల అభివృద్ధికి నిరంతరం తమ సాయ సహకారములు అందిస్తున్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు నేత్రిత్వంలో జిల్లా లో ఉన్న నూరు బాష్ (దుదేకుల)కులస్తులు అందరు కలిసి కట్టుగా ఎన్నికలలో పనిచేస్తా మని, వి జయ సాయి రెడ్డికి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ అభ్యర్థులను గెలి పించుకునేలా కృషి చేస్తామని జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ తెలిపారు.


విద్యారంగంలో సుదీర్ఘ ప్రస్థానం !
అందరి గుండెల్లో సుస్థిర స్థానం !!



రత్నం విద్యాసంస్థల వ్యవస్థాపకులుగా
మా కుటుంబానికి చారిత్రాత్మక కీర్తినందించిన స్ఫూర్తి ప్రధాత...

**శ్రీ కె.వి. రత్నం గారు**

మార్చి 20, 2024 బుధవారం స్వర్గస్తులైనారు.
మహోన్నతులైన వారి ప్రవిత్రాత్మకు శాంతి ప్రసాదించమని
భగవంతుని వేడుకుంటున్నాం.

భార్య : **కొర్రపాటి పద్మావతి రత్నం**

కుమారులు - కోడళ్ళు
**కొర్రపాటి వేణుగోపాల్ - రమాదేవి**
**డా॥ కొర్రపాటి క్రిష్ణకిషోర్ - వాసంతి**

మనువళ్ళు - మనువరాళ్ళు
**కొర్రపాటి సాయి రోహిత్ - లక్ష్మీ రోహిత**
**కొర్రపాటి రోషిణి - అంబికా ఈశ్వర్**
**కొర్రపాటి శివాని**

పెద్దకర్మ : తేది 3.4.2024 బుధవారం ఉదయం 10.30 గం॥లకు నెల్లూరు, ముత్తుకూరురోడ్డు, ధనలక్ష్మీపురంలోని రత్నం సి.బి.ఎస్.ఇ. స్కూల్ ప్రాంగణంలో జరుగును. కావున తెలియజేయడమైనది.

## ప్రజల ఆదరణ తీరులో.... ఆ అనుభూతే వేరు



**పొదలకూరు మార్చి 31 ప్రభాతవార్త :** గత పది రోజుల నుండి తన తండ్రి విజయం కోసం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె కాకాణి పూజిత పొదలకూరులో విస్తృత ప్రచారంలో వుంది. పట్టణంలో 4 వవార్డులో మహిళా వార్డు మెంబర్ ఆకులూరు వెంకట అనురాధా ఆద్వర్యంలో ఆదివారం వార్డు ప్రచారం నిర్వహించారు. అనురాధా ఆధ్వర్యంలో గడగడపకు కాకాణి పూజిత తన తండ్రిని గెలిపించమని కరపత్రాలు పంచుతు వుంటే 4 వవార్డులో వస్తున్న స్పందన చూస్తుంటే ఆ అనుభూతే వేరుగా ఉందని 4 వవార్డు ఓటర్ల స్పందన తీరుకు నా వందనం అంటు ఆకులూరు వెంకట అనురాధాని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత ప్రత్యేకంగా అభినందించారు. తన తండ్రి మంత్రిగా ఎమ్మెల్యేగా సేవలు అందిస్తున్న తరుణంలో వార్డు సభ్యురాలుగా అనురాధా ఈ వార్డు ప్రజలకు అందించిన సేవలు నేడు నా ప్రచారంలో కళ్ళకు కనబడుతున్నాయని ప్రతి ఇంటి వాళ్ళు ఆదరించి అభిమానించి నమ్మకాన్ని విశ్వసాన్ని వ్యక్తం చేస్తున్నారని తన తండ్రి నియోజకవర్గంలో ఎటువంటి సేవలు అందించాడో ఒక వార్డు సభ్యురాలుగా ఆకులూరు వెంకట అనురాధ అందించిన సేవలు స్పష్టం అవుతున్నాయని ఇది తనకు ఎంతో ఆనందంగా ఉందని తన తండ్రి అడుగుజాడలలో నడిచి మహిళా ప్రజా ప్రతినిధిగా ప్రజా మనన్నలు పొందిన అనురాధాకు నా ప్రత్యేక అభినందనలు అంటు ఆమె అనురాధాను భుజం తట్టి మంచి భవిష్యత్తు ఉంటుందంటు అభినించారు. 4 వవార్డులో తన తండ్రిని గెలిపించమని అడగడానికి ప్రచారానికి వస్తే ఎన్నికలు ఓట్లు అనే విషయం స్దానిక ప్రజలు మరిచిపోయి మీరు అడగాలా అంటు ! మేము మీకు సైనికులం అని భరోసా ఇస్తుంటే ఆ అనుభూతి నాకు లభించడం ఎంతో ఆనందకరంగా ఉందని ఆమె ఉబ్బితబ్బిబ్బురాలు అయింది. పొదలకూరు పట్టణంలో పది రోజుల నుండి ఎన్నికల ప్రచారంలో పాల్గ్ంటు తన తండ్రిని మీ కుటుంబసభ్యుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ ఎన్నికలు గెలిపించడని నేను అడుగుతుంటే వచ్చే స్పందన చూస్తు నేను ప్రచారంలోకి వెళ్లి మరలా అడగాలా అనే ప్రశ్న నాలో తలెత్తు తుందని దీనికి కారణం తన తండ్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేకించి పొదలకూరు మండలంలో కనబరచిన అభివృద్ధి చూసి ఆదరిస్తున్న ప్రజల పట్ల తనకెంతో సంతృప్తికరంగా ఉందని అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఎన్నికల పోటీలు జరుగుతున్నా మాకు మాత్రం ఏటువంటి భయం లేక ఆలుచించే విధానం అంటు ఏమిలేదని భారీ మెజార్టీతో కుటుంబసభ్యులైన కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇంతగా అభిమానిస్తున్న ఓటర్ల గెలిపిస్తారనే దీమా ప్రత్యేక్షంగా పాల్గొన్న ప్రచారంలో నాకు తేటతెల్లమౌతుందని ఆమె ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, గంగవరపు లక్ష్మీకళ్యాణి, మద్దిరెడ్డి రమణారెడ్డి, ఆకులూరు హేమంత్‌కుమార్, బొల్లినేని భారతమ్మ, దాదిబత్తిన విజయబాస్కర్‌రెడ్డి, హరి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో చీరలు పంపిణి



**బుచ్చి మార్చి 31 ప్రభాతవార్త :** ఈస్టర్ సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలోని ఆషాదీప్ అనాధశ్రమంలో వృద్దులకు క్రీమ్ సంస్ద వ్యవస్దాపకులు తడిసిన ఇజ్రాయిల్ దుస్తులు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రతి నెల పేదలకు తమ సంస్ద ద్వారా ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్య క్రమంలో ఆయన వెంట అనాధాశ్రమ నిర్వాహకులున్నారు.

## టిడిపి ముమ్మర ప్రచారం



**అల్లూరు, మార్చి 31 ప్రభాతవార్త :** అల్లూరులోని వైకుంఠపురం వీధిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు బీద గిరిధర్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి వెళ్లి టిడిపి మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేసి ప్రచారం నిర్వహించారు. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా బీద గిరిధర్ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అమలు చేయబోతున్న మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించారు. రాబోయే ఎన్నికలలో నెల్లూరు ఎంపిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి అసెంబ్లీ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న కావ్య కృష్ణారెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు. అమరావతి రాజధాని ఏర్పాటు చేసేందుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి వుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బలగాటి శ్రీనివాసులురెడ్డి, సామంతుల పరంధామిరెడ్డి, కొండా చంద్రారెడ్డి, బిట్రగుంట వెంకట చైతన్యరెడ్డి, కలికి శేఖర్‌రెడ్డి, ఏటూరి దయాకర్‌రెడ్డి, బండి శ్రీనివాసులురెడ్డి, రామిశెట్టి కృష్ణచైతన్య, అలగర రమణయ్య, వేగూరు శ్రీనివాసులు, చెంతాటి రాజశేఖర్‌బాబు, కావలి జగన్మోహన్‌రావు, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తారు విందు ఇచ్చిన పసుపులేటి సుధాకర్



**కావలి, మార్చి 31 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్బంగా కావలి స్వతంత్ర అభ్యర్ధి పసుపులేటి సుధాకర్ ఆదివారం రాత్రి కావలిలోని ఆయన కార్యాలయంలో ముస్లింలకు ఇఫ్తారు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా పసుపులేటి మాట్లాడారు. ముస్లింలు అంటే తనకు ఎంతో గౌరవమన్నారు. ఈ ఎన్నికలలో తనకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ముస్లింల అభ్యున్నతికి పెద్దపీట వేస్తానన్నారు. కొన్నేళ్లుగా కావలి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చేసి చూపించానన్నారు. ముస్లింల ఆదరాభిమానాలు కూడా తనకు మెండుగా వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, ముస్లింలు, మహిళలు భారీగా తరలివచ్చి ఇఫ్తారు విందులో పాల్గొన్నారు. ముస్లింలు ప్రార్ధనలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో ముస్లింలు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రభాకర్‌నాయుడుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి



**కావలి, మార్చి 31 ప్రభాతవార్త :** కావలి ప్రజా వైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు అనారోగ్యం తో నెల్లూరులోని బొల్లినేని వైద్యశాలలో చికిత్స పొందు తున్నారు. ఈ విషయం తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధ న్‌రెడ్డి వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. ఆ ప్యాయంగా పలకరించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పేదలకు వైద్యం అందించాలని కాటంరెడ్డి కోరారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ

**మనుబోలు, మార్చి 31, ప్రభాతవార్త :** మండలంలోని పలు చర్చిల్లో ఆదివారం ఈస్టర్ పండుగను(పునరుత్థానం)ఘనంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తు ప్రభువుల వారు గోలగత్త కొండపైన శుక్రవారం రోజు సిలువలో మరణిస్తారు దానిని గుడ్‌ఫ్రైడే అంటారు. ప్రపంచ మానవాళి పాపముల కొరకు ఏసుప్రభువు సిలువలో 2024 సంవత్సరాల క్రితం మరణించడం గుడ్‌ఫ్రైడేగా ప్రపంచ క్రైస్తవ లోకం ఆరాధిస్తుంది. చనిపోయిన ఏసుప్రభువు సమాధి చేయబడి తిరిగి మూడో దినం ఆదివారం పునరుత్థానం కావడాన్ని ఈస్టర్‌గా క్రైస్తవులు జరుపుకుంటారు. ఈ సందర్భంగా పలు చర్చిల్లో పాస్టర్లు ఏసుప్రభువు పునరుత్థానం గురించి బోధించారు. మండల కేంద్రమైన మనుబోలులో పాస్టర్ పీటర్ పాల్ సియోను ప్రార్ధన మందిరంలో ప్రాంక్లీన్, బుజబుజ నెల్లూరు సౌత్ ఆంధ్ర నూతన చర్చి పాస్టర్ స్టాన్లీ పునరుత్థాన సందేశం ఇచ్చారు. అలాగే అనేక క్రైస్తవ కుటుంబాలు మరణించిన తమ పితరుల సమాధి వద్దకు వెళ్లి కొవ్వొత్తులు వెలిగించి పూలమాలలు వేసి ప్రార్ధనలు జరుపుకున్నారు.

## డాక్టర్ నాయుడుని పరామర్శించిన టిడిపి నేత మాలేపాటి



**కావలి, మార్చి 31 ప్రభాతవార్త :** కావలి ప్రముఖ వైద్య నిపుణులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడుని నెల్లూరు బొల్లినేని వైద్యశాలలో టిడిపి నేత మాలేపాటి సుబ్బానాయుడు పరామర్శించారు. ఆయన ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పేదలకు వైద్యం అందించాలని కోరారు. మాలేపాటి వెంట జిల్లా టిడిపి రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, జెట్టి శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృది నిరోధకుడు ప్రతాప్‌రెడ్డికి మళ్లీ ఓటు వేస్తే అంధకారమే



**కావలి, మార్చి 31 ప్రభాతవార్త :** పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా వున్న ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, అభివృద్ధి నిరోధకుడుగా నిలిచిపోయాడని, అలాంటి వ్యక్తికి మరోసారి ఓటు వేస్తే కావలి అంధకారంలోకి వెళ్తుందని టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పట్టణంలోని వైకుంఠపురం ప్రజలు భారీగా తరలివచ్చి మద్దతు ఇచ్చారు. వైకుంఠపురం సమస్యల్ని ఆయన దృష్టికి తెచ్చారు. వైకుంఠపురంలో నీటి సమస్య వుందని, వర్షాకాలంలో అనపుగుంట పొంగి మురికినీరు ఇళ్లలోకి వస్తుందని, పెద్దపవని ఫ్లైవోవర్ బ్రిడ్జి పూర్తి కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వైకుంఠపురం ప్రజలకు హామీ ఇస్తూ కావ్య మాట్లాడారు. రానున్న ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపిగా ఓటు వేసి గెలిపించాలన్నారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. పెద్దపవని ఫ్లైవోవర్ బ్రిడ్జి పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీటిని అందిస్తామన్నారు. అనపుగుంట నుండి ఇళ్లు ముంపుకు గురికాకుండా కాంక్రీట్ వాల్ నిర్మిస్తామన్నారు. చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుంటే వచ్చే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఒక్క అవకాశం కల్పించి ఆశీర్వదించాలని కావ్య తెలిపారు. మద్దతు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఇఫ్తార్‌విందులో మేకపాటి



**వింజమూరు, మార్చి31,ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వింజమూరులో ని వైసిపి ముస్లిం పెద్దలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఉదయగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్ధి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరయ్యారు. వింజమూరులోని వైసిపి నాయకులు తాటిచెట్ల కాలేషా నివాసంలో రాజగోపాల్‌రెడ్డి ముస్లిం సోదరులు, స్థానిక వైసిపి నాయకులతో కలసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఎంతో భక్తితో ఉపవాస దీక్షలు చేస్తారని , ఉపవాసం ఉన్నవారితో ఇలా ఇఫ్తార్‌విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ముస్లిం మైనార్టీ మతపెద్దలు, వైసిపి నాయకులు , కార్యకర్తలు ,ఎఎంసి మాజీ చైర్మెన్ ఆలీఅహ్మద్ , రాష్ట్ర వైసిపి నాయకులు కర్నాటి ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, ఎంపిటిసి సభ్యులు ఆనంగి రమణయ్య, సొసైటీ డైరెక్టర్ ఆనంగి రాజేష్, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి ,మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, గణపం రమేష్‌రెడ్డి, కాటం రవీంద్రరెడ్డి, పాలూరు మాల్యాద్రిరెడ్డి, నజీర్‌బాషా, షేక్ రఫి, జిల్లా వైసిపి ప్రచారకార్యదర్శి అంకినపల్లి నర్సింహారెడ్డి , సోషల్‌మీడియా వింగ్ లెక్కల సుధాకర్‌రెడ్డి, కొంకల వెంకటేశ్వర్లు రెడ్డి, అబ్దుల్‌కలాం, కరీం, వెంకటరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూకనపల్లి టిడిపి తీర్దం పుచ్చుకున్న వైసిపి నేతలు



**కలువాయి మార్చి 31 ప్రభాతవార్త :** మండలంలోని నూకనపల్లి గ్రామంలో పలువురు వైసిపి నాయకులు వెంకటగిరి నియోజకవర్గం తెలుగుదేశం అభివృద్ధి కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ మొదటగా ఆదివారాన్ని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు ఆమె ఆద్వ ర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం గ్రామంలోని ప్రజల్ని ఆమె అప్యాయంగా పలకరిస్తు ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలో నూకనపల్లి గ్రామానికి తొలిసారిగా వచ్చిన ఆమెకు పార్టీ శ్రేణులు అభిమానులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. గతంలో తన తండ్రి కురుగోండ్ల రామకృష్ణను ఆదరించినట్లుగా తనను కూడా ప్రజలు ఆదరించి అవకాశం కల్పించాలని అందరికి అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఈ సందర్భంగా లక్ష్మీ సాయిప్రియ పేర్కొన్నారు. ముందుగా ఎంఆర్‌పి ఎస్ నాయకులు చిన్న బాలకొండయ్య నరసింహ, బార్గవ్ తదితరులు ఆమెకు మద్దతు తెలుపుతు అభినం దనలు తెలిపారు. పార్టీ మండల కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, క్లష్టర్ 1,2 ఇన్‌చార్జిలు, గడ్డం కిషోర్‌రెడ్డి, జగదల్‌నాయుడు, స్దానిక నాయకులు కండే ప్రసాద్, రాధయ్య, తదితరులున్నారు.

## ఓటు అడిగే దమ్ము ధైర్యం మాకే ఉంది-సన్నపు పెంచలరెడ్డి



**నెల్లూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:** వైయస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పాటైన నాటినుండి సంక్షేమం అభివృద్ధి రెండు ప్రజలకు సంపూర్ణంగా అందించాం అందుకనే ప్రజల్లోకి వెళ్లి ఓటడిగే దమ్ము ధైర్యం మాకే ఉందని నెల్లూరు వైయస్సార్సీపి నగర అధ్యక్షుడు సన్నపరెడ్డి పెంచల రెడ్డి తెలిపారు. నెల్లూరు బాడుంటే లేఔట్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. 14 ఏళ్ళు తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ఏంటో చెప్పలేక జగన్ ని తిట్టడమే పరమావధిగా తెలుగుదేశం నేతలు పెట్టుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు .పదవుల కోసం ఆనం వెంకటరమణారెడ్డి మా పార్టీ అధినేతను తిట్టడం సమంజసం కాదని జగన్మోహన్ రెడ్డిని తిడితే పదవులు ఇస్తారన్న విధంగా ఆనం వ్యవహరిస్తున్నారని ఇకనైన ఆ పద్ధతి మా ర్చుకోవాలని హితవు పలికారు. మద్యం రేట్లు పెంచారని మాట్లాడు తున్న ప్రతిపక్షాలకు మా మేనిఫెస్టోలోనే ఉంది పేదవాడు మద్యం టచ్ చేయాలంటే కరెంట్ షాక్ కొట్టినట్టు కొడుతుందని మా నాయకుడు అప్పుడే చప్పాడు ఆ మాటకు మేము కట్టుబడి ఆ విధంగానే మద్యం రేట్లు పెంచారని ఆయన తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలు ఉంటే ఎత్తిచూపాలే గాని వ్యక్తిగత దూషణలు చేయడం తగతన్నారు. ఒక సామాన్య టిప్పర్ డ్రైవర్ కి టికెట్ ఇచ్చారని హేళన చేయడం సరికాదు అన్నారు. జగన్మోహన్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంది కాబట్టి ఓ సామాన్యడికి టికెట్ ఇచ్చి గెలిపించుకునే సత్తా ఉన్న నాయకుడు కాబట్టే అలాంటి వ్యక్తులను ప్రోత్సహిస్తున్నారని సన్నపరెడ్డి పెంచల రెడ్డి అన్నారు. ఒకటో తారీకు వస్తే టెన్షన్ గా వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవ్వదాతలకు వికలాంగులకు ఫినిషింగ్ అందిస్తున్న వాలంటీర్ల పై విషయం చిమ్ముతున్న తెలుగుదేశం ప్రభుత్వం పై ఆయన విరుచకపడ్డాకరు. ప్రజలకి సహాయం చేయలేని ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా ప్రవర్తిత్యోత్తని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన విధంగా అప్పుల్లో దేశంలోనే ఏడో స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలోని మన రాష్ట్రం అధిక సంఖ్య లో అప్పులు చేసిందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క విద్యావంతులు మేధావులు ఆలోచించాలన్నారు. నాలుగు పోర్టులు రాష్ట్రాన్ని తీసుకొచ్చారు అన్నారు. 17 మెడికల్ కాలేజీలు శాంక్షన్ అయితే దాంట్లో ఐదు మెటికల్ కాలేజీలు పూర్తి చేశారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క విలేజ్లో విలేజ్ క్లినిక్ పెట్టి వైద్యాన్ని ప్రతి ఒక్క పేదవాటి చెంతకు చేర్చారన్నారు. ఇవ్వన్నీ కాకుండా పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించారు అన్నారు ఇవ్వన్నీ అభివృద్ధి కాదా అని ఆయన ప్రశ్నించారు

## గ్రామదేవతకు మంత్రి పూజలు



మనుబోలు, మార్చి 31, ప్రభాతవార్త స్థానిక మనుబోలమ్మ గ్రామ దేవతకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలు చేశారు. మనుబోలు గ్రామ ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇక్కడ మంత్రికి పూజలు చేయడం విశేషం. ఎన్నికల నేపథ్యంలో మంత్రి ఇక్కడున్న మూడు గ్రామ దేవతల దేవాలయాల్లో సందర్శించి పూజలు చేశారు. అలాగే ఉభయకర్తలుగా దువ్వూరు కుటుంబాలు, కడివేటి కుటుంబాలు వ్యవహరించారు. ఈ ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ, సాయి కుమార్ శర్మ మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, ఎంపీపీ గుండాల వజ్రమ్మ, ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరి, ముంగర రవీంద్రరెడ్డి, నెట్‌కేప్ డైరక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, సూరపనేని కిషోర్‌నాయుడు, చల్లా నవకోటి, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి దాసరి మహేంద్రవర్మ, సోషల్ మీడియా ఇన్‌ఛార్జీ గుంజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ స్కూల్‌లో " ఈ-డాక్‌డే యాక్టివిటీ"



**బుచ్చి మార్చి 31 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని గ్లోబల్ స్కూల్‌లో " ఈ-డాక్‌డే యాక్టివిటీ" ఉపాధ్యాయులు, విద్యార్దులు ఘనంగా నిర్వహించారు. పాఠశా కరస్పాండెంట్ షేక్ గౌసియా బేగం మాట్లాడుతు విద్యార్దులలో సృజనాత్మకతను పెంచేందుకు ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల వేషదారణలో సబ్జెక్టును బోధించడం ద్వారా వారిలోని నైపుణ్యతను వెలికి తీయాలన్నదే ఈకార్య క్రమం యొక్క ముఖ్య లక్ష్యమని ఆమె పేర్కున్నారు. ఈకార్య క్రమంలో ఉపాద్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## రామాలయం కు విరాళం అందజేత



**వరికుంటపాడు, మార్చి 31, ప్రభాతవార్త :** మండలంలోని గణేశ్వరరాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామమందిర నిర్మాణానికి ఆ గ్రామ వైకాపా నేత బాదం వెంకట నారాయణరెడ్డి రెండు లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణ కమీటి సభ్యులకు బాదం వెంకటనారాయణరెడ్డి 2 లక్షల రూపాయల చెక్కును అందించారు. మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ కలిసి సుమారు కోటి రూపాయలతో రామాలయం నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. అందులో భాగంగా తాను కొంత మొత్తంను అందించడం జరిగిందన్నారు.

## జనహిత వాత్సల్య ఆశ్రమంలో వార్షికోత్సవ వేడుకలు



**నెల్లూరు టౌన్, మార్చి 31, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని భారతీయ విద్యా వికాస్ స్కూల్- జనహిత వాత్సల్య ఆశ్రమం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్ వల్లి హాజరై జ్యోతిప్రజ్వలన చేసి జాతీయ గీతాలు, సాంస్కృతిక, కల్చరల్ యాక్టివిటీస్‌ను తిలకించడం జరిగింది. డాక్టర్ ఖాదర్‌వల్లి, జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఉన్నత చదువులకు లక్షల్లో ఖర్చు పెడుతున్న తల్లిదండ్రులు ఇదే స్థాయిలో పిల్లలతో మమేకమై వారితో కలిసి భోజనం చేయడం, వారి వ్యక్తిత్వం, నడవడికపై దృష్టి సారించాలని తల్లిదండ్రులు మార్గదర్శకంగా ఉండాలని అన్నారు. భారతీయ సంస్కృతి ఆచారాలు, వ్యవహారాలు ప్రతిభింబించే విధంగా వాత్సల్య ఆశ్రమం పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయని, విద్యార్థులో ప్రతిభను వెలికి తీస్తూ మంచి వ్యక్తిత్వం పెంపొందింపచేస్తున్న ఆశ్రమ నిర్వాహకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివావు చేస్తున్న ఆశ్రమ నిర్వాహకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావును, ఉపాధ్యాయులను క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న గురువులును అందరిని అభినందించడంతో పాటు పిల్లలకు స్వాతంత్ర సమరయోధులు, దేశానికి సేవలు అందించిన ప్రముఖులు పుస్తకాలు పిల్లలకు అందించేందుకు గాను ఆశ్రమ నిర్వాహకులకు రూ.10000 అందజేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, ఎఫ్‌ఆర్‌ఎస్ నోడల్ అధికారి డాక్టర్ నవీన్‌కుమార్‌రెడ్డి, జీవీఆర్‌ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏబి రవికుమార్, ఏపీజీఈఎఫ్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్‌రావు ఈసందర్భంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జనహిత సెక్రటరీ బాల సుబ్బారావు, వైద్య ఆరోగ్య శాఖ రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు హరిబాబు, జనరల్ సెక్రటరీ కల్పం శ్రీనివాసులు, జిల్లా నాయకులు ఖాదర్ భాషా, జనవహిత జాయింట్ సెక్రటరీ టీవీఎస్ దుర్గా ప్రసాద్, మానవసేవే మాధవ సేవ టీమ్ నిర్వాహకులు పరిమళ, వాత్సల్య సిబ్బంది మల్లిఖార్జున, గిరి, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని పాదం నుజ్జు,నుజ్జు



**రాపూరు, మార్చి31ప్రభాతవార్త :** జాతియ రహదారి 565పై ఆదివారం సాయంత్రం రెండు బైకులు ఢీకోన్న సంఘటనలో పి.దుర్గాప్రసాద్‌అనే యువకుని పాదం ప్రమాదంలో నజ్జు,నుజ్జు అయ్యింది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా వున్నాయి. డక్కిలి మండలం మాదవయ్య పాళెం గ్రామానికి చెందిన పి. దుర్గాప్రసాద్ తన గ్రామానికి వెలుతుండగారాపూరు మండలంలోని సిద్దవరం గ్రామం వద్ద జాతియ రహదారి 565పై వున్న బ్రిడ్జ్ వద్ద వేగంగా వస్తున్నఆటో ఆదుపుతప్పి బైక్‌ను ఢీ కోట్టడంతో కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో దుర్గా ప్రసాద్ కాలి పాదం నుజ్జు, నుజ్జు అయింది. సమాచారం అందు కున్న రాపూరు 108 సిబ్బంది క్షతగాత్రుని ప్రధమ చికిత్స నిమిత్తం రాపూరు సిహెచ్‌సి ఆసుపత్రికితరలించి అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు తరలించారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



**ఉలవపాడు, మార్చి 31, ప్రభాతవార్త** సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాలతో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. ఉలవపాడు, గుడ్లూరు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎం.కోటేశ్వరరావు తన బృందంతో ఆదివారం తెల్లవారుజామునే వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. రవాణా వాహనాలు, కార్లు, ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. మన్నేటి కోట ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ చేసి వాటిని వీడియో తీయిస్తున్నారు.

## టిడిపిలో ఇమడ లేక రాజీనామా చేశా



**కావలి రూరల్, మార్చి 31 ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీలో ఇమడ లేక ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ శాసన సభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డితో నా ప్రయాణం సాగించాలని నిర్ణయించు కున్నట్లు టిడిపి కావలి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ మహ్మద్ హనీఫ్ తెలిపారు. కావలి వెంగళరావు నగర్‌లోని పిఆర్‌కె వర్క్స్ వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మహ్మద్ హనీఫ్ మాట్లాడారు. మా తండ్రి పఠాన్ రసూల్ ఖాన్ గత 20 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీలో వివిధ పదవులు పొందారన్నారు. ఆయన వయసు రీత్యా నేను టిడిపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఇటీవలకాలంలో నన్ను కావలి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమించారన్నారు. ఆ పార్టీలో ఇమడ లేక టిడిపి పార్టీకి రాజీనామా చేశానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి వ్యక్తిత్వం, మనస్తత్వం నచ్చి ఆయనతో ప్రయాణం చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. నా సంపాదనలో కొంత మేర సేవా కార్యక్రమాలకు ఖర్చు పెట్టడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ తోఫా కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. నేను చేసే సేవకు రాజకీయం కూడా తోడైతే మరింత సేవ చేయవచ్చని టిడిపిలో చేరడం జరిగిందని తెలిపారు. అక్కడ అవమానం భరించలేక కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి వెంట నడవాలని నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## హేషిక వల్లి పుట్టిన రోజు పురస్కరించుకుని అన్నదానం



**కావలి రూరల్, మార్చి 31 ప్రభాతవార్త** : కావలి జనతాపేటకు చెందిన జి.నాగేంద్రబాబు, స్పందన దంపతుల కుమార్తె చిన్నారి హేషిక వల్లి మొదటి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం కావలి తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవా కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు భోజనం వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత జి. నాగేంద్రబాబు మాట్లాడుతూ తమ కుమార్తె షేహిక వల్లి మొదటి పుట్టిన రోజున పేద పిల్లలకు అన్నదానం నిర్వహించడం జరిగిందన్నారు. తమ కుమార్తె పేరు మీద ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. తమకు ఈ అవకాశం కల్పించిన సంయుక్త సేవా సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ హేషిక వల్లి పుట్టిన రోజును సంయుక్త సేవా సంస్థ పిల్లల మధ్య జరుపుకోవడం సంతోషంగా వుందన్నారు. చిన్నారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా ఈస్టర్ వేడుకలు



**కోవూరు, మార్చి31పభాతవార్త** : కోవూరులోని వెలసి ఉన్న శారాబిలాక్ సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఈస్టర్ ప్రార్థనా వేడుకలను ఘ ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ డి.రాజేష్ మాట్లాడుతూ ప్రేమకు దయాగుణానికి చిహ్నంగా నిలిచి ప్రపంచాన్ని తన ప్రేమతో నింపిన దేవుడైనయేసు తిరిగి లోకానికి వచ్చిన పవిత్రమైన రోజే ఈస్టర్ పర్వదినమని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కె. రత్నానందరావు, కార్యదర్శి టి. మోహన్, వైస్ చైర్మన్ ఎం. ఫ్రాన్సిస్, కోశాధికారి ఎన్. కుమార్, తదితరులు ఉన్నారు.

## విధి నిర్వహణలో అంకితభావం కృష్ణమూర్తి



**కోవూరు, మార్చి31పభాతవార్త** : పై అధికారులు ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయడమే కాకుండా విధి నిర్వహణలో అంకితభావం చూపుతూ ఎంతోమంది మన్ననలు పొందిన పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సుస్మితారెడ్డి అన్నారు. కోవూరులోని బైనా సన్స్ కళ్యాణమండపంలో ఆదివారం పడుగుపాడు పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, బిల్ కలెక్టర్ ఈశ్వరయ్యల పదవీ విరమణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా కృష్ణమూర్తి విధి నిర్వహణలో మంచి సేవలు చేస్తూ అందరి మన్ననలు పొందారన్నారు. ప్రభుత్వంలో చేరిన ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని, అయితే పదవిలో ఉండగా.. తాము చేసిన మంచి పనులే ఎల్లకాలం నిలిచిపోతాయన్నారు. అటువంటి కోవకు చెందిన కృష్ణమూర్తి, ఈశ్వరయ్యలను అభినందిస్తున్నామన్నారు. జిల్లాలోనే అన్ని పంచాయతీల్లో కల్లా పడుగుపాడు పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అనేక చర్యలు చేపట్టారన్నారు. అటువంటి వ్యక్తి నేటి యువతరం కార్యదర్శులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు చౌదరి, మాజీ అధ్యక్షుడు శ్రీరాములు, ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్‌లు.. కృష్ణమూర్తి చేసిన సేవలను కొనియాడారు. కృష్ణమూర్తి దంపతులను పంచాయతీ కార్యదర్శులు , బంధులు, అభిమానులు పెద్ద ఎత్తున శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు.

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి



**కోవూరు, మార్చి31పభాతవార్త** : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ 7,8 వార్డుల పరిధిలో ఆదివారం కోవూరు మండల యువజన విభాగం అధ్యక్షుడు ఎం. చిరంజీవి ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థిగా వి. విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రసన్నకుమార్‌రెడ్డిలను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని మరలా వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. వైసీపీ నాయకులు ఎం. రవికుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంజన్‌రావు, నేతలు మౌళి, హరిబాబు, ప్రశాంత్, శ్రీనివాసులు, గోవర్ధన్, సుజాతమ్మ, సునీతమ్మ, తదితరులు ఉన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడలో నడుస్తాం



**విడవలూరు, మార్చి 31, ప్రభాతవార్త**: ప్రజల గుం డెల్లో చిరస్థాయిగా నిలిచిన మంచి మనసున్న వ్యక్తి పుచ్చలపల్లి ఆయన ఆశయాలు ఆలోచనలు అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలను ఆదుకుం టామని నెల్లూరు ఉమ్మడి టిడిపి పార్లమెంట్ అ భ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెల్లడిం చా రు. ఆదివారం అలాగానిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పుచ్చలపల్లి సుందరయ్య మహా నుభావుడు ఆలోచనతో ముందుకు వెళదామని సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా గెలి పించాలని, అనంతరం కోవూరు టిడిపి ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అవినీతి పరిపాలన లేకుండా గొడవలకు తావెత్తకుండా ప్రజలందరిని కలుపుకుపోతామని ఆమె తెలియజేశారు. సుందరయ్య అడుగుజాడల్లోనే నడుస్తామని కోవూరు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా చేయడం ప్రతి మహిళ తెలుగుదేశం పార్టీకి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను గెలిపించాలని అంతముందు ప్రజలు బ్యాండ్ మేళాలతో, బాణ సంచనాలతో పూల వర్షం కురిపిస్తూ వేమిరెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికారు. వైకాపా పార్టీ వీడి సుమారు 70 మంది టిడిపిలో చేరి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బెజవాడ గోవర్దన్ రెడ్డి, వంశీకృష్ణారెడ్డి, జగదీష్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, రామిరెడ్డి విజయభాన్ రెడ్డి, సమాధి శ్రీనివాసులు, కొమ్మ శ్రీధర్ నాయుడు. సత్తివోలు సత్యం రెడ్డి, ఆవుల రాఘవన్ ఏటూరు శ్రీహరి రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, శ్రీనివాసులు, ఎస్ కే రఫీ, హిమాని భాష, అయ్యప్ప, కామేశ్వ రమ్మ, భవనమ్మ, తాతా ప్రభాకర్, పొనుగోటీ నారాయణ, కొమ్మ వెంకయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నీటి వృధాను ఇసుక బస్తాలతో కట్టడి చేసిన ఇరిగేషన్ అధికారులు



**రాపూరు, మార్చి31ప్రభాతవార్త** : మండల కేంద్రమైన రాపూరులోని పెద్ద చెరువునుండి గత నాలుగు రోజులుగా నీరు వృధాగా పోతుండటంతో వృధాగా పోతున్న నీరు పేరుతో వార్త దిన పత్రికలో కథనం రావడంతో స్పందించిన ఇరిగేషన్ ఎఇ సర్దార్ ఆదివారం కోటూరుపాడు గ్రామ రైతుల సహకారంతో పెద్ద చెరువు తూము వద్ద నీరు లికేజి కాకుండా ఇసుక బస్తాలను వేసి నీటి లీకేజిని అరికట్టారు. ఈ సందర్భంగా ఎఇ మాట్లాడుతూ కోటూరుపాడు గ్రామానికి చెందిన రైతు లు సుమారు 200 ఎకరాల వరిపంటకు చివరితడి నీరు అవసరం కావడంతో నీటిని రైతులు తూము ఎత్తి విడుదల చేశారన్నారు. అయితే తూము వద్ద నీరు లీకై పక్కకు బీడు భూములలో వెల్తుండటంతో కోటూరుపాడు రైతులు శ్రమదానంతో ఇసుక బస్తాలను వెసి లీకేజికి అడ్డుకట్టవేశారని, దీంతో నీరు వృధాగా పోవడం ఆగిపోయినట్లు తెలిపారు.

## పేద ముస్లీంకు రంజాన్ కానుక పంపిణి



**బుచ్చి మార్చి 31 ప్రభాతవార్త** : సహారా ఎడ్యుకేషనల్ బుచ్చిరెడ్డిపాళెం వారి ఆద్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో పెన్షన్లు తీసుకుంటున్న నిరుపేద వృద్దులు వికలాంగులు వితంతువులకు 2 వందల మందికి దాతల సహకారంతో సేమియాలు చక్కర బియ్యం చీరలు, లుంగీలు పంపీణి చేశారు. ఈకార్యక్రమంలో సహారా ఎడ్యుకేషనల్ సంస్ద అద్యక్షులు యజ్దానిభాషా మాట్లాడుతు ఈ రంజాన్ మాసంను నిరుపేదల కొరకు సహాయం చేసిన దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సయ్యద్ సర్దార్, సయ్యద్ సలాం, పఠాన్ రంతుల్లా తదితరులు పాల్గోన్నారు.

## రూ. 5.10 లక్షలు సీజ్



**కోవూరు, మార్చి31పభాతవార్త** : కోవూరు మండలం ఇనమడుగు ఉన్నత పాఠశాల సమీపంలో ఎని న్నికల నియమావళి ప్రకారం శనివారం రాత్రి కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ తనిఖీలు నిర్వహిస్తుండగా.. ఆదిలక్ష్మి అనే మహిళ మోటార్ బైక్‌పై ప్రయా ణిస్తూ రూ. 4.10 లక్షలతో తనిఖీలో పట్టుబడింది. ఈ డబ్బుకు వారు ఎలాంటి ఆధారాలు చూపకపోవడం తో సదరు డబ్బులను ఉన్న తాధి కారుల ఉత్తర్వుల మేరకు కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ట్రెజరీలో అప్ప గించారు. అదేవిధంగా పడుగు పాడు ప్రాంతంలో తనిఖీలు చేస్తుండగా గుణ్ణం తిరుపతయ్య అనే వ్యక్తి మోటార్ సైకిల్‌లో లక్ష రూపాయలు నగదు దొరికింది. దానికి కూడా వారు ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో ఆ నగదును కూడా ట్రెజరీలో అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం రూ. 50 వేలకు మించి నగదుతో వాహనాల్లో ప్రయాణిస్తుంటే వాటికి సంబంధించి పూర్తి ఆధారాలు ఉండాలన్నారు. లేనిపక్షంలో వాటిని సీజ్ చేసి ట్రెజరీలో అప్పగించడం జరుగుతుందన్నారు.

## విద్యార్థి దశ నుండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**కావలి రూరల్, మార్చి 31 ప్రభాతవార్త** : విద్యార్థి దశ నుండే మీ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుని స్వచ్ఛ భారత్‌లో భావిభారత పౌరులైన విద్యార్థులు ముఖ్యమైన పాత్ర పోషించాల్సి న బాధ్యత మీపై వుందని స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా తెలిపారు. కావలి బిసి బాలుర వసతి గృహంలో ఆదివారం నెల్లూరు యువ కేంద్రం(ఢిల్లీ కేంద్ర ప్రభుత్వ సంస్థ) కోఆర్డినేటర్ ఎ.మహేంద్రరెడ్డి సౌజన్యంతో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ ఆధ్వర్యంలో మై భారత్, స్వచ్ఛభారత్‌లో భాగంగా వసతి గృహ విద్యార్థులకు మన పరిసరాల శుభ్రత, పరిశుభ్రత, పర్యావరణం అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్‌బాషా మాట్లాడుతూ భావి భారత పౌరులు విద్యార్థులన్నారు. బాల్య దశ నుండే పాఠశాలలు, వసతి గృహాలు, మీ పరిసరాలు శుభ్రంగా వుంచుకోవాలన్నారు. శుభ్రంగా వుంటే అనేక రకాలైన అనారోగ్య సమస్యలు మన నుండి దూరమవుతాయన్నారు. బాల్యదశ నుండే మొక్కలు పెంచేందుకు కొంత సమయం కేటాయించాలన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నారు. పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రత్నమ్మ ఫౌండేషన్ యం.వి.ప్రసాదరావు, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ దామా మధుసూదనరావు, అభినవ ఘంటసాల రామచంద్రయ్య, ట్రైంటూ హెల్ప్ నందిపాటి రమేష్, వసతి గృహ సంక్షేమ అధికారిణి నాగేశ్వరి, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ

**అనంతసాగరం, మార్చి31, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన అనంతసాగరంలోని శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు 2024 జనవరిలో జరిగిన జవహర్ నవోదయ ప్రవేశపరిక్షలో మొదటి ప్రయత్నంలోనే అద్భుతమైన ప్రతిభ కనపరచిన ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ జి.ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు ఎం.భువనేశ్వరి , ఉపాధ్యాయులు అభినందించారు.

## ముస్లింల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇచ్చిన టీడీపీ



**నెల్లూరు మార్చి 31, ప్రభాతవార్త-వైద్యం** ముస్లింల అభ్యున్నతే ధ్యేయంగా చరిత్రలో ఏ రాష్ట్రంలో చేయని అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, మొదటి ప్రాధాన్యతని కల్పించిన పార్టీ టీడీపీయేనని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌లు తెలిపారు. ఆదివారం నగరంలోని కేపీఆర్ కళ్యాణమండపంలోఅ జరిగిన ఇఫ్తార్ విందులో నారాయణ, అజీజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేయర్‌గా అబ్దుల్‌అజీజ్ ఉన్నప్పుడు నిరుపేదలను అన్ని విధాలా ఆదుకున్నామని నారాయణ తెలిపాడు. ప్రపంచవ్యాప్తంగా పేరు గాంచిన బారాషాహిద్ దర్గా అభివృద్ధి కూడా టీడీపీ హయాంలోనే చేశామన్నారు. అజీజ్ కోరిక మేరకు రూ.8కోట్ల నిధులతో షాదీమంజిల్ నిర్మించామన్నారు. షాదీమంజిల్‌లో ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం విపరీతంగా చార్జీలు వసూలు చేస్తోందని వారు మండిపడ్డారు. ప్రతిపేద కుటుంబానికి రంజాన్ మాసంలో రంజాన్‌తోఫాని అందించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ముస్లిం మహిళల కోసం జెండావీధిలో మహిళా కళాశాలను ఏర్పాటు చేశామన్నారు. రానున్న ఎన్నికల్లో నగర ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలని గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమం నగర అధ్యక్షుడు మామిడాల మధు, తదితరులు పాల్గొన్నారు.

## బోగోలులో ఈస్టర్ పర్వదిన వేడుకలు

**బిట్రగుంట, మార్చి 31 ప్రభాతవార్త** : బోగోలు మండలంలో ఆదివారం క్రైస్తవ సోదరులు ఈస్టర్ పర్వదిన వేడుకల్ని క్రైస్తవ ప్రార్ధనా మందిరాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. మానవాళి సంక్షేమం కోసం క్రీస్తు పునరుద్దరణ పొందిన పవిత్రమైన ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్ధనలు, పేదలకు అన్నదాన కార్యక్రమాల్ని నిర్వహించారు.

## బుర్రా మధుసూదన్‌యాదవ్ గెలుపే మా లక్ష్యం



**ఉలవపాడు, మార్చి 31, ప్రభాతవార్త** : ఉలవపాడు మండలంలోని వైసీపీ నాయకులు కందుకూరు వైసీపీ కార్యాలయంలో కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు మాట్లాడుతూ కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఉలవపాడు మండల వైసీపీ నాయకులు అందరూ తామంతా బుర్రా మధుసూదన్‌యాదవ్ వెంటే ఉంటామని వారు తెలిపారు. అంతే కాకుండా వచ్చే ఎన్నికల్లో పవిత్రమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్‌ని, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసిన వారిలో షాహుల్, దస్తగిరి, చంటి, కరేడు గ్రామ చైతన్య నగర్ కాలనీ వారు దగ్గుమాటి సీతారెడ్డి, అప్పాడి వెంకట రమణయ్య, గొల్లపోతు నరసింహారావు, పిన్ని చక్రపాణి, గొల్లపోతు ఫణీంద్ర, కోలా రాము, సింగోతు హనుమంతరావు, పీత శ్రీరామమూర్తి, కొక్కిలిగడ్డ లక్ష్మీనారాయణ, సింగోతి నాగరాజు, సింగోతు శివాజీ, నందకుమార్, సైకం ఓబయ్య, కలికి శివారెడ్డి, కరేటి కోటేశ్వరరావు తదితరులు బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను కలిశారు.

## నవోదయలో లుంబినీ విద్యార్థుల ప్రతిభ





**చేజర్ల మార్చి 31 ప్రభాతవార్త** : చేజర్ల మండలంలోని లుంబిని విద్యాలయం విద్యార్థులు నవోదయ పరీక్షలలో 2023-2024 విద్యా సంవత్సరంకు సంబందించి ప్రతిబ చాటారు. ఈ సందర్భంగా లుంబీని పాఠశాల విద్యార్థులు జి.పూజిత, ఎల్.మహేష్ నవోదయ పరీక్షలలో ఎంపికై సీటు సాధించి నట్లు పాఠశాల కరస్పాండెంట్ బి .రమేష్ ఆదివారం తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు తమ పాఠశాలలో విద్యార్థులు ఏ కాంపిటేషన్ పరిక్షల లోనైనా తమ సత్తా చాటుతున్నారని తమ పాఠశాలలో విద్యార్థులకు చిన్నప్పటి నుండే క్రమశిక్షణతో కూడిన విద్యను ఉపాధ్యాయులు అందించడంతో కాంపిటేషన్ పరీక్షలలో సత్తా చాటుతున్నారని అన్నారు. నవోదయలో ఎంపికైన విద్యార్థులను, ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు



**ఉలవపాడు, మార్చి 31, ప్రభాతవార్త** : ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలో పొర్లుకట్ట సంఘంలో పలువురు ఎస్టీ కుటుంబాల వారు పోలుబోయిన శ్రీనివాసులు, మల్లవరపు వెంకటరావు ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు. రాబోయే ప్రభుత్వంలో పొర్లుకట్ట సంఘంలో సమస్యలన్నీ పరిష్కరిస్తానని, ఎవరికి ఏం అవసరం వచ్చినా తనను నేరుగా కలవచ్చని, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికేలా కృషి చేయాలని నాగేశ్వరరావు సూచించారు.

## దళితుల అభ్యున్నతి టిడిపి తోనే సాధ్యం



**నెల్లూరు రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:** : నియోజకవర్గం పొటేపాలెం కొండ్లపూడి నరసింహాపురం గ్రామలలో గడపగడపకు తిరిగి కరపత్రాలు ఇచ్చి తెలుగుదేశం ప్రభుత్వంలో 2014 నుండి 2019 దాకా దళితులకు చంద్రబాబు నాయుడు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు సంచిమ పథకాలు అభివృద్ధి చేసిన మేలు గురించి వైసీపీ ప్రభుత్వం లో 2019 నుండి 2024 వరకు దళితులకు జరిగిన అన్యాయం గురించి తేడా తెలుసుకోవాలని దళితులపై దౌర్జన్యాలు అరాజకాలు గురించి ఎస్సీ కాలనీలో ప్రజలకు తెలియజేసి నెల్లూరు రూరల్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి మరియు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తు పై మీ పవిత్రమైన ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ గారు పలిగల పెంచలయ్య నందిపాటి ఇజ్రాయిల్ తోడేటి మురళి తాటిపర్తి బాబు చల్లా భాస్కర్ తాటిపర్తి వెంకటేష్ చేవూరు మారుతి నెల్లూరు బుజ్జమ్మ ఓజిలి శ్రీనివాసులు మర్లపాటి మస్తాన్ కుంచం వెంకటేశ్వర్లు ఏడుకొండలు బద్దిపూడి శ్రీనివాసులు సగిలి నాగేంద్ర పాల్గొన్నారు.

## టీడీపీలోకి వలసల జోరు



**ఉలవపాడు, మార్చి 31, ప్రభాతవార్త** : ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామానికి చెందిన పలువుర ఎస్టీ కుటుంబాల వారు ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో కండువాలు కప్పుకోగా నాగేశ్వరరావు వారందరిని పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు మనందరి ప్రభుత్వంలో ఎస్టీలకుమేలు చేకూర్చే విధంగా పనిచేస్తానని, అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లక్కంరాజు నరేష్, నాయకులు సుధాకర్ వర్మ, కాకర్ల పూడి నాగరాజు, గొల్లపూడి సత్య ప్రభాకర్, ఎండ్లూరి సాతనియల్, కుమ్మరి రవి, దొనెంపూడి నరసింహం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గురుకులంలో ప్రవేశ దరఖాస్తుకు గడువు పెంపు

**నెల్లూరు టౌన్, మార్చి 31, ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ గుంటూరు వారిచే నిర్వహించబడుచున్న ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి నుండి ఎనిమిదో తరగతిలో మిగిలి ఉన్న ఖాళీలు, ఇంటర్మీడియట్, డిగ్రీ ప్రవేశం కొరకు ఏపీఆర్ఎస్ క్యాట్ 2024 మరియు ఏపీఆర్జేసీ అండ్ డీసీ సెట్-2024 ప్రవేశ దరఖాస్తుకు ఏప్రిల్ నెల 5వ తేదీ వరకు గడువు పెంచినట్లు నెల్లూరు ఆటోనగర్‌లోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, గురుకుల పాఠశాలల నెల్లూరు జిల్లా కన్వీనర్ జి.మురళీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని గండిపాలెం(బాలుర), నెల్లూరు(బాలుర), తుమ్మలపెంట(బాలికలు), ఆత్మకూరు(బాలికలు), 2024 -25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి 6,7,8వ తరగతులలో మిగిలి ఉన్న ఖాళీలలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు హెచ్‌టీటీపీఎస్: // ఏపీఆర్ఎస్‌సీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఏప్రిల్ 5వ తేదీ లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఏప్రిల్ నెల 25వ తేదీ ప్రవేశ పరీక్ష జరుగుతుందని ఇందులో ఎలాంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు.

## భీమతాటి వెంకటరమణయ్యను పరామర్శించిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**సంగం మార్చి 31 ప్రభాతవార్త** దళితనాయకులు,వ్యాయమో పాధ్యాయులు భీమతాటి వెంకటరమణయ్య తండ్రి చిన్న పెంచలయ్య మక్తాపురం గ్రామంలోమృతి చెందారు.విషయం తెలుసుకున్న బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, డివిఎంసి మెంటర్ బట్టా ప్రవల్లిక విల్సన్ నాయకులు,కార్యకర్తలు మక్తాపురం గ్రామంలో వెంకటరమణయ్యను పరామర్శించారు. పెంచలయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు నాయకులు,ఉపాధ్యాయులు రమణయ్యను పరామరి ్శంచారు.

## ఉమ్మడి అభ్యర్ధిలు గెలుపుకోసం పూర్తి స్ధాయిలో కృషి చేస్తాం



**బుచ్చి మార్చి 31 ప్రభాతవార్త** తెలుగుదేశం,బిజెపి,జనసేన ఉమ్మడి అభ్యర్దుల గెలుపు కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తామని బుచ్చిరెడ్డిపాళెం మండలం తెలుగుదేశం నాయకులు మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, సీనియర్‌నాయకులు యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,బత్తల హరికృష్ణా ,సూరా శ్రీనివాసులురెడ్డి,జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సు బ్రమణ్యంనాయుడు,తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అలాగే బిజెపినాయకులు కాసా శ్రీనివాసులు, జిల్లా నాయకులు చేవూరు వినయ్‌నారాయణ, గంజం పెంచలప్రసాద్ మాట్లాడుతు కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ,రాష్ట్రంలో చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పనిచేసి ఉమ్మడి అభ్యర్దులైన నెల్లూరు పార్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు నియోజకవర్గం అభ్యర్ధి వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి గెలుపుకోసం కృషి చేస్తామని చెప్పారు. అలాగే జనసేన మండలాధ్యక్షులు మాదవ్ మాట్లాడుతు మానాయకులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం బిజెపి,టిడిపి నాయకులతో కలిసి ఉమ్మడి అభ్యర్దిలైన పార్లమెంట్ అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు నియోజకర్గం అభ్యర్ధి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గెలుపుకోసం కృషి చేస్తామని అన్నారు.మూడు పార్టీల నాయకులు సంయుక్తంగా నిర్వహించిన ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు వింజం రామానాయుడు,తాళ్ళ నరసింహస్వామి,బండ్ల కొండ య్య, దుగ్గిశెట్టి హరినాద్ ,జూగుంట పురుషోత్తమ్,పుట్టా రంగనాథం,మైనార్టీనాయకులు అక్తర్, షబ్బీర్,చోటు (ఖాదర్‌బాషా),ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ రాఘవరెడ్డి, టౌన్ అద్యక్షులు రామిశెట్టి కళ్యాణ్,జనసేన నాయకులు మాదవ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి సచివాలయ కన్వీనర్ టిడిపిలో చేరిక




**కావలి, మార్చి 31 ప్రభాతవార్త** కావలి పట్టణ 24వ వార్డు వైసిపి సచివాలయ కన్వీనర్ షేక్ హబీబ్ ఆదివారం టిడిపిలో చేరారు. కావలి పట్టణ 18వ వార్డులో టిడిపి, జనసేన, బిజెపి కావలి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారం చేస్తుండగా హబీబ్ టిడిపిలో చేరారు. ఆయనకు కావ్య టిడిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 18వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ శానం హరి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాదర్‌బాషా(ఇట్టు), మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రహీం ఆధ్వర్యంలో వైసిపి కన్వీనర్ హబీబ్ టిడిపిలో చేరారు. 18వ వార్డులో కావ్యతో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎయంసి మాజీ డైరెక్టర్ తిరివీధి ప్రసాద్, ముస్లిం మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

**22వ వార్డుకు చెందిన షేక్ ఇమ్రాన్ టిడిపిలో చేరిక...** కావలి పట్టణ 22వ వార్డుకు చెందిన షేక్ ఇమ్రాన్ టిడిపి పార్టీలో చేరారు. ఇటీవల వైసిపిలో చేరిన ఇమ్రాన్ తిరిగి సొంత గూటిలో చేరారు. ఆయనకు టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య టిడిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 18వ వార్డులో కావ్య ప్రచారం చేస్తుండగా ఆయన టిడిపిలో చేరారు. 18వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ శానం హరి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాదర్‌బాషా(ఇట్టు), మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రహీం ఆధ్వర్యంలో షేక్ ఇమ్రాన్ టిడిపిలో చేరారు.

## గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి



**ఆత్మకూరు, మార్చి31,ప్రభాతవార్త :** ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంప్ కార్యాల యంలో ఆదివారం మున్సిపల్ పరిధిలోని 3,17 వార్డులకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు వైసిపిలో చేరారు. ఎమ్మెల్యే మేకపాటి వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని తెలుగుదేశంపార్టీ బిజెపితో పొత్తు పెట్టుకున్న అనంతరం మైనార్టీలు వైసిపికి మద్ధతు ప్రకటించడం చాలా చోట్ల అధికమైందన్నారు. సిఎఎ లాంటి వాటిని అమలు చేసిన బిజెపి పార్టీతో టిడిపి జతకట్టి అసంబద్ధత కూటమితో ప్రజలను ఓట్లు అడిగేందుకు వస్తున్నారని జగనన్న సంక్షేమం అందుకున్న ప్రతి ఒక్కరూ వారికి బుద్ధి చెప్పాలని రానున్న ఎన్నికల్లో 175కు 175స్థానాల్లో విజయం సాధించేలా అందరం కష్టపడి పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగురవేస్తాం




వింజమూరు,మార్చి31,ప్రభాతవార్త : ఉదయగిరి కోటపై రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం జెండాను రెపరెపలాడిస్తామని ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఉమ్మడి అభ్యర్ధి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కాకర్ల ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వింజమూరులో శుక్రవారం తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం పేరుతో నిర్వహించిన రోడ్‌షో, బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు తెలుగుదేశం, బిజెపి, జనసేన కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అవినీతి, అరాచకం పెట్రేగిపోతుందని దాన్ని అంతమొందించేందుకు చంద్రబాబు నాయుడు బిజెపి, జనసేనలతో పొత్తు కుదురు ర్చాకున్నాడని పొత్తు రాష్ట్రానికి మేలు చూకూరుస్తుందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన, మహిళలకు సాధికారిత , రైతన్నలకు పంటలసాగుకు ఆర్థికసాయం చేసేందుకు అధినేత సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రస్తుతం రాతియుగంగా ఉన్న రాష్ట్రాన్ని స్వర్ణయుగం చేసేందుకు కృషి చేస్తారన్నారు. ఈ రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు ఒక డ్రైవర్‌గా పనిచేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతారన్నారు. 2040సంవత్సరం ప్రణాళికలు అమలు చేసే నాయకుడు చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్‌వైపు యువతను మళ్ళించేందుకు , వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు బాబు ఆలోచనలు ఉన్నాయన్నారు. నాడు చంద్రబాబు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వాటర్‌ప్లాంట్‌లను ఈప్రాంతం నిర్వహించలేక మూలన పడేసిందన్నారు. ఎంతో మంది ఆకలిని తీర్చే అన్న కాంటీన్‌లను కనుమరుగు చేశారన్నారు.బిజెపి కన్వీనర్ కదిరి వెంకటరంగారావ్, జనసేన నాయకులు కొట్టే వెంకటేశ్వరరావ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వింజమూరుకు రావడం నియోజకవర్గంలో ని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకుల్లో నూతన ఉత్తేజం వచ్చిందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్ధి అయిన కాకర్ల సురేష్ విజయం సాధించడం తథ్యమన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్బన్ ఆర్యవైశ్య మహిళా విభాగంకు ఉత్తమ సేవా పురస్కారాలు



**నెల్లూరు,మార్చి31 ప్రభాతవార్త-విద్య** నెల్లూరుజిల్లా అర్బన్ ఆర్యవైశ్య మహిళా విభాగం కు రాష్ట్రస్థాయిలో మూడు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.రాష్ట్ర ఆర్యవైశ్యమహాసభ ఆధ్వర్యంలో కాకినాడలో జరిగిన ఈ పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అర్బన్ ఆర్య వైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు గుండ్లపల్లి పద్మప్రియ, కార్యదర్శి వాయుగుండ్ల సు ప్రియ, కోశాధికారి చిన్ని పద్మజలు ఈ అవార్డులను అందుకున్నారు. నగరానికి చెందిన వీరు అవార్డులు అందుకోవటం పట్ల ఆర్యవైశ్యమహా సభ రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వార కానాద్, అర్బన్ ఆర్యవైశ్యసంఘం జిల్లా మాజీ అధ్యక్షులు పేర్ల సీతారామారావు, కోట సూర్య నారాయణలు హర్షం వ్యక్తంచేవారు. భవిష్యత్‌లో వీరు మరిన్ని పతకాలు సాధించాలని కోరారు.

## సీపీఎం నాయకులు వైసీపీలోకి చేరిక



**నెల్లూరు రూరల్,మార్చి 31,ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని 31వ డివిజన్లో సిపిఎం పార్టీకి బిగ్ షాక్ తగిలింది.ఇప్పటివరకు ఎర్రజెండాను భుజాన మోసిన సిపిఎం కార్యకర్తలు ఆ జెండాకు స్వస్తి పలికి అభివృద్ధి సంక్షేమం జెండా అయినా వైయస్సార్సీపీ జెండాను చేత పట్టుకున్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో .రిగిన అభివృద్ధికి ఆకర్షితులై వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో 15 మంది సిపిఎం కార్యకర్తలు ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్చందంగా వైయస్సార్సీపిలో చేరిన సిపిఎం కార్యకర్తలకు వైసీపీ కండువా కప్పి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.రూరల్ అభివృద్ధిని ఆకాంక్షించి తన నాయకత్వంపై నమ్మకంతో వైసీపీలో చేరిన ప్రతి ఒక్కరికి గౌరవంతో కూడిన సముచిత స్థానాన్ని ఇవ్వడం జరుగుతుందని,భవిష్యత్తులో వారికి అన్ని విధాల అండగా ఉంటానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు.సిపిఎం పార్టీ నుండి వైసీపీలో చేరిన వారిలో ఖాదర్ బాషా వారి మిత్ర బృందం సభ్యులు ఖాదర్ బాషా,రఫీ,అబ్దుల్లా,జానీ భాషా,అల్లాబక్షు తదితరులు ఉన్నారు.31వ డివిజన్ ఇంచార్జి చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ డివిజన్ నాయకులు సిహెచ్ చిరంజీవి,పద్మనాభరెడ్డి,కామక్షమ్మ,సందాని తదితరుల ప్రత్యేక చొరవతో ఈ చేరికలు జరిగాయి.ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య,పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## టీడీపీలోకి 133 కుటుంబాలు




**నెల్లూరు మార్చి 31, ప్రభాతవార్త-వైద్యం** ముత్తుకూరు మండలం, కృష్ణపట్నం పంచాయతీ అరుందతీయ వాడకి చెందిన 22 కుటుంబాలు, ఆర్కాట్‌పాళెంకి చెందిన 19 కుటుంబాలు, ముసునూరి వారి పాళెం గ్రామానికి చెందిన 27 కుటుంబాలు, దొరువుల పాళెం పంచాయతీలోని వెంకన్నపాళెంకి చెందిన 37 కుటుంబాలు, పైనాపురం పంచాయతీకి చెందిన 10 కుటుంబాలు, తోటపల్లిగూడూరు మండలం పాపిరెడ్డిపాళెం అరుంధతీయవాడకి చెందిన 13 కుటుంబాలు, వెంకటాచలం మండలం కాకుటూరుకి చెందిన 5 కుటుంబాలు, ఆదివారం నగరంలోని వేదాయపాళెంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో, చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాకాణి చేసిన పాపాలే, ఆయన రాజకీయ జీవితానికి స్వస్తి పలకనుందన్నాడు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన గోవర్ధన్‌రెడ్డి త్వరలోనే చేసిన పాపాలకు ప్రతి ఫలం అనుభవించక తప్పదన్నాడు. పార్టీలో చేరిన వారందరికీ పసుపు కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించాడు.

## దువ్వూరుని కలిసిన వీపిఆర్ దంపతులు



**నెల్లూరు మార్చి 31, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు, జాతీయ ఎఫ్‌సీఐ డైరెక్టర్, బీజేపీ సీనియర్ నాయకుడు, దువ్వూరు రాధాకృష్ణారెడ్డిని, ఆదివారం నగరంలోని వేదాయపాళెం కూడలి సమీపంలో ఉన్న దువ్వూరు నివాసంలో, తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీపిఆర్ సతీమణి అయిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణారెడ్డి ప్రభాకర్‌రెడ్డికి శాలువా కప్పి సన్మానించాడు. అనంతరం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమలు అభ్యర్థులుగా పోటీ చేస్తున్న మా గెలుపుకి కృషి చేయాలని ఆయనని వేమిరెడ్డి కోరారు. మీ గెలుపుకి నా వంతు సహాయ సహకారాలు తప్పనిసరిగా అందిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చాడు.

## సంక్షేమాభివృద్ధి వైసిపి అజెండా-విక్రమ్‌రెడ్డి



ఆత్మకూరు,మార్చి31,ప్రభాతవార్త : రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం, పేదరిక నిర్మూలనే జగన్న అజెండా అని ప్రతి ఒక్కరి అభ్యున్నతికోసం ఆయన పాటుపడుతున్నాడని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ళలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చి ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకున్న ఒకే ఒక వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. చెప్పాడంటే చెస్తాడంతే అన్న నమ్మకాన్ని ప్రజల్లో తెచ్చుకున్న జగన్‌కు మరోసారి అవకాశమిస్తే సంక్షేమాన్ని మరింత అందచేస్తారన్నారు. 5వ వార్డులో సంక్షేమాభివృద్ధికి 5.40కోట్లను ప్రజలకు అందజేసిన జగన్న గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం ద్వారా 10లక్షల అభివృద్ధిని నిధులు అందజేశారన్నారు. ఈ వార్డులోనే 55మందికి జగనన్న లే అవుట్‌లో ఇంటి స్థలాలు మంజూరు చేశారన్నారు. రానున్న రోజుల్లో వార్డులో ప్రజలు సూచించిన మౌళిక సదుపాయాలన్నింటిని తప్పకుండా పూర్తిచేస్తామని హామీ ఇస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహరెడ్డి ప్రజల సంక్షేమం కోసం పథకాలను అమలు చేసేందుకు 130 సార్లు బటన్లు నొక్కారన్నారు.రానున్న ఎన్నికల్లో ఆయన ప్రజలకోసం రెండుసార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్‌నొక్కి గెలిపించాలని కోరారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## వీడియో సీడీని ఆవిష్కరించిన బీఆర్‌సి



**నెల్లూరు** మార్చి 31, ప్రభాతవార్త-వైద్యం రచయిత మురళీమోహన్‌రాజు బీసీల పక్షాన రచించిన చరిత్రలో చెరగని చిరునామా అనే వీడియో సీడీని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ఆవిష్కరించాడు. ఆదివారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న రవిచంద్ర నివాసంలో, కరోనా ఆయుర్వేద వైద్యులు బొనిగి ఆనందయ్యలు ఈ సీడీని విడుదల చేశారు. రవిచంద్ర మాట్లాడుతూ బీసీలు దేశానికి వెన్నుముక లాంటి వాళ్ళన్నాడు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించాడు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఈపూరు మస్తానయ్య, గుండాల ఉదయభాస్కర్, వీరరాఘవులు, శ్యామ్‌ప్రసాద్, సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగను పురస్కరించుకుని చర్చిలో ప్రార్ధనలు జరిపిన మేకపాటి



ఉదయగిరి,మార్చి31,ప్రభాతవార్తఉదయగిరి మండలంలో పలు చర్చిల్లో ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ శాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఉదయగిరిలోని చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి క్రైస్తవ సోదరులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు చూపిన బాట ప్రపంచ లోకంలో ప్రతిఒక్కరికి ఆదర్శప్రాయమని యేసుక్రీస్తు చూపిన మార్గంలో ౹పతి ఒక్కరూ నడిచినట్లయితే ఈ ప్రపంచం శాంతితో వర్ధిల్లుతుందని ఆయన అన్నారు.ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులను,సహోదరిలలను కలుసుకోవడంచాలా సంతోషంగా ఉందని పండుగనాడు క్రీస్తు సన్నిధానంలో గడపడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,క్రైస్తవ సోదర,సోదరీమణులు తదితరులు హాజరైయ్యారు.

## నారాయణన్ని గెలిపించుకుంటాం




**నెల్లూరు మార్చి 31, ప్రభాతవార్త-వైద్యం** ఏ డివిజనులోకి వెళ్ళి అందరూ ఒకటే చెపుతున్నారని, నారాయణని ఎట్టి పరిస్థితుల్లో నగర ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు. ఆదివారం నగరంలోని 16వ డివిజనులో బాలాజీనగర్ తదితరు ప్రాంతాల్లో రమాదేవి పర్యటించారు. ఆమెకి ఆ డివిజను నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రమాదేవి మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్ళినా గత టీడీపీ హయాంలో నారాయణ చేసిన అభివృద్ధి గురించి వారే నాకు చెపుతున్నారని ఆమెఆనందాన్ని వ్యక్తంచేశారు. రానున్న ఎన్నికల్లో నగరఎమ్మెల్యే అభ్యర్ధిగా నారాయణని, నెల్లూరు ఎంపీ అభ్యర్ధిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలని గెలిపించాలని ఆమె అభ్య ర్ధించారు. ఈ ప్రచారంలో గునుకుల విజయలక్ష్మి, తాళ్లపాక అనూరాధ, అంచూరి జానకి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పసముద్రంలో వైసీపీ పార్టీలో చేరిన తేదేపా కుటుంబాలు



**ఉదయగిరి,మార్చి31,ప్రభాతవార్త** ఉదయగిరి మండలం అప్పసముద్రంలో యువనేత మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తనయుడు అభినవ్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకిచెందిన కార్యకర్తల కుటుంబాలు వైసీపీలో చేరారు.వారందరికీ పార్టీ కండువా కప్పి అభివన్‌రెడ్డి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మకం కలిగిన పార్టీ వైసీపీ అని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షణ నింపబడ్డామని,పేదల పక్షపాతిగా ఉన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మీద అపార నమ్మకంతో ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి కుటుంబం మీద ప్రజలకు ఎనలేని ప్రేమాభిమానాలు కలవని అందుకే వారి తనయుడు సమక్షంలో వైసీపీలో చేరుతున్నామన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా తామందరూ కష్టపడి పనిచేస్తామని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ని ఉదయగిరి శాసనసభ్యుడు అభ్యర్థిగా గెలిపించుకుని తీరుతామని శపథం చేశారు.ప్రజల సంక్షేమం కొరకే పుట్టిన వైసీపీ పార్టీ మేకపాటి కుటుంబానికి విధేయులుగా ఉంటామని ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజారితో గెలిపించుకుంటామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మానాన్నలను గెలిపించండి



**కోవూరు, మార్చి 31 పభాతవార్త :** కోవూరులో రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా తన తండ్రి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోవూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా తన తల్లి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కుమార్తె వేమిరెడ్డి నీలిమారెడ్డి ఆదివారం గుమ్మలదిబ్బ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వీరిరువురిని రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఇప్పటివరకు తాము సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తామని ఈ సందర్భంగా ఆమె ముకుళిత హస్తాలతో ప్రజలను కోరారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీనియర్ పార్టీ నాయకులు నాటకరాణి వెం కట్, గాదిరాజు సుధాకర్, డి. ప్రసాద్, హరి, మాజీ ఎంపీపీ వెంకటరమణమ్మ, పన్నెం వెంకటేశ్వర్లు, సుధా కర్, శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుగుణమ్మ, బీజేపీ నాయకులు, చక్రవర్తి వంశీ పెద్ద ఎత్తున నేతలు , కార్యకర్తలు ఉన్నారు.